

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 3 ఫిబ్రవరి 2026 పేజీలు 8


## పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

- మంత్రి డా. వాకిటి శ్రీహరి
- చివరి తీర ప్రాంతం గుర్తింపును తొలగిస్తా
- ఆత్మకూరు భవిష్యత్తు కోసం కృషి చేయాలి



**ఆత్మకూరు, సూర్యన్యూస్:** పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని రాష్ట్ర పశుసంవర్ధక క్రీడాశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం ఆత్మకూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యనాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా పేర్లను కోరిన సందర్భంలో అనేకమంది పేర్లు ఇవ్వడం జరిగిందని ,ప్రస్తుతం 49 గురు 10 వార్డులకు నామినేషన్ వేయడం జరిగిందని, కానీ వీరికి పదిమందికి మాత్రమే అవకాశం ఉందని, మిగతావారు బాధపడు తున్నట్లు ఆయన తెలిపారు. ఆత్మకూరు అభివృద్ధికి 380 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు. సిసిరోడ్లకు మరియు 418 కోట్లతో నూతన గోశాల మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీ చివరి ప్రాంతంగా నది తీర ప్రాంతం, కృష్ణానది వలన చివరి ప్రాంతంగా , నది తీర ప్రాంతంగా గుర్తించి ఇదివరకు ఉన్న నియోజకవర్గం భౌగోళికంగా తొలగించడం జరిగిందని ,దీనిని దృష్టిలో పెట్టుకొని రవాణా సౌకర్యాలు మెరుగుపరచడం కోసం, మరియు తీర ప్రాంతం అనే మాటను తొలగించడం కోసం నూతన బ్రిడ్జి ఏర్పాటు కోసం 320 కోట్లతో కృష్ణా నదిపై వంతెన నిర్మాణం కొనసాగిస్తున్నట్లు అనే తెలిపారు. నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం కోసం 200 కోట్ల రూపాయలు కూడా మంజూరు చేయడం జరిగిందని, ఆత్మకూరు మున్సిపాలిటీలో కాం గ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ఆయన అన్నారు. ఈ మున్సిపాలిటీ సరిహద్దు పరిహాక ప్రాంతంగా ఉండటం వలన అభివృద్ధికి నోచుకో లేదని అన్నారు.

మిగతా 2లో

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**పాలమూరు సూర్య న్యూస్:** కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పారిశ్రామిక వాడలోని సీనియర్ సిటిజన్ ఫోరం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ఉజ్యల విశ్రాంత మహిళా ఉపాధ్యాయ ఫోరం' సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. మహబూబ్ నగర్ అభివృద్ధి కి 2 వేల కోట్ల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారని,



అభివృద్ధి అంటే కాం గ్రెస్ అని, కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి అని ఆయన అన్నారు. 603 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను పనులు, 200 కోట్లతో ఐఐఐటీ కళాశాల నిర్మాణం పనులు సాగుతున్నాయని, ఇంకా 1200 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు జరిగాయని, ఇప్పటికే పట్టణాభివృద్ధికి 150 కోట్ల రూపాయల నిధులను ఖర్చు చేశామని ఆయన వివరించారు. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ లోని 60 డివిజన్లలో

మిగతా 2లో

### ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే

## ప్రయత్నాలను తిప్పుకొడుదాం

- ఎంజిఎన్ఆర్ఇజిఎస్ చట్ట సవరణకు నిరసిస్తూ ప్రతి గ్రామపంచాయతీ తీర్మానం చేయాలి
- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్
- మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం యధావిధిగా అమలు చేయాలి
- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**లింగాల (బల్మూర్) సూర్యన్యూస్:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి గత 11 ఏళ్లుగా మోడీ ప్రభుత్వం నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్నదని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ విమర్శించారు. సోమవారం బల్మూర్ మండల పరిధిలోని చెంచుగూడెంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కలిసి ఉపాధిహామీ కూలీలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 20 ఏళ్ల క్రితం అప్పటి యూపీఏ అధ్యక్షురాలు కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ ఆధ్వర్యంలో యూపీఏ సర్కార్ దివంగత మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో ఈ చట్టాన్ని తీసుకొస్తూ అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక గ్రామం నుండి ఈ పథకాన్ని శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. లక్షలాది గ్రామీణ కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చే ఈ పథకం పేదల ఉపాధికి చట్టబద్ధమైన హక్కును కల్పించడంతో పాటు గ్రామ పంచాయతీలను బలోపేతం చేసిందన్నారు. ఈ పథకం ద్వారా మహాత్మా గాంధీ కన్న కలల వైపు ఒక నిర్దిష్ట అడుగు పడిందన్నారు. కూలీలకు కనీస వేతనం అమలు పరచాలని దృఢ సంకల్పంతో వందరోజుల పనితో 200 రూపాయల కూలి డబ్బులు అందేలా తెచ్చిన ఈ పథకాన్ని తూట్లు పొడిచేలా మోడీ

మిగతా 2లో

## నేడు రాజీ మార్గం

- నేడే బుజ్జగింపు మంత్రాల ప్రయోగం
- అసమ్మతి నేతలకు బుజ్జగింపులు షురూ
- గద్వాల అధికార కాంగ్రెస్ పార్టీకి రెబల్స్ బెడద
- భవిష్యత్ రాజకీయ పదువులపై హామీలు
- గద్వాలలో రెబల్స్ లు చివరగా హెచ్చరికలు
- సమీకరణలు, సర్వే రిపోర్టులే ఆధారంగానే 11వ,14వ వార్డుల్లో పీక్ కు చేరిన టికెట్లా పోటీ
- కాంగ్రెస్ టికెట్ల పంపకాల్లో ఎమ్మెల్యే బండ్ల మార్క్

**దరూర్ మేజర్న్యూస్:** మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్లు పూర్తయ్యాయి. దీంతో ఉపసం హరణ కోసం బుజ్జగింపుల పర్వం మొదలైం ది. ఈనెల 11న ఎన్నికలు జరగనుం డగా, గద్వాల మున్సిపాల్టీలో ఆయా పార్టీల టిక్కెట్లు దక్కని అసమ్మతి నాయకులను దారిలోకి తెచ్చుకోవడం రాజకీయ పార్టీలనేతలకు పెద్ద సవాలుగా మారుతుంది. అసమ్మతి అభ్య ర్థులు, స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తే ఓట్లు చీలిపోయి అధికారిక అభ్యర్థుల గెలుపు అవకాశాలు దెబ్బతింటాయనే భయంతో



పార్టీ అగ్రనేతలు 'బుజ్జగింపు' మంత్రాలను' ప్రయో గిస్తున్నారు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి బీఫాం పంపకాలపై ఎడతెరిపి లేకుండా చర్చలు జరుపుతున్నట్లు తెలు స్తుంది. ఇప్పటికే అనేక దఫాలుగా తర్జనభజనలు చేసుక ున్న నాయకులకు అనేకచోట్ల రెబల్స్ బెడద ఉండడంతో వారిని ఎలా దారికి తెచ్చుకోవాలో తెలియక "రాజీ"

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
మంగళవారం
3 ఫిబ్రవరి 2026

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

జరిగే ఎన్నికల్లో 50 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి మహబూబ్ నగర్ అభివృద్ధికి మరింత దోహదపడాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు విశ్రాంత మహిళా ఉపాధ్యాయులు తమ ఫోరం కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్ విశ్వరూప, కో కన్వీనర్ పుష్పలత, కార్యదర్శి సావిత్రి, కోశాధికారి జయంతి, అడ్వైజర్ పిజె డెబోర, కార్యవర్గ సభ్యురాలు షాహిన్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టిపీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకుడు వినోద్ కుమార్, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు, గట్టు వెంకట్ రెడ్డి, తదితర విశ్రాంత మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### - ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్





**పాలమూరు సూర్యన్యూస్:** మహబూబ్‌నగర్ కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేయాలని ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్ పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం ఆయన జిల్లాకు వచ్చిన సందర్భంగా డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ డీసీసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల వ్యూహాలు ఏర్పాట్లపై ఆయన విస్తృతంగా చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లాలని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు చేసిన నష్టాన్ని వివరిస్తూ ప్రచారం చేపట్టాలని సూచించారు. సమావేశంలో తెలంగాణ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల కొత్వాల్,రాష్ట ప్రదాన కార్యదర్శి మిథున్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జహీర్ అక్తర్,మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనితా రెడ్డి, మహబూబ్‌నగర్ అసెంబ్లీ కోఆర్డినేటర్ బక్కి మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ పెద్ద విజయ్ పాల్గొన్నారు.

## ప్రయత్నాలను తిప్పుకొడుదాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజవికా మిషన్ గ్రామీణ్ (విబిజిరామ్‌జి ) పేరు మార్చి కూలీల హక్కులను భంగం కలిగించే విధంగా కుట్రలు చేస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు. ఈ పథకాన్ని పేరు మారుస్తే అభ్యంతరం లేదని కానిచట్టాన్ని మార్పులు చేయకుండా యధావిధాగా అమలు చేయాలని సూచించారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి విబి జీ రాం జీ చట్టానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని ఆమె స్పష్టం చేశారు. విబి జి రామ్ జి పథకం గ్రామీణ ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉందని, దీనివల్ల స్థానిక హక్కులు మరియు వనరులు దెబ్బతినే అవకాశం ఉందని తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. గ్రామ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా అమలు చేయబడుతున్న ఈ విధానంపై ప్రతి గ్రామసభలో చర్చించి వ్యతిరేక తీర్మానం చేయాలని ఆమె కోరారు.గ్రామస్థాయి ప్రజాస్వామ్య వ్యవస్థ అయిన గ్రామసభల ద్వారా ప్రజల అభిప్రాయాన్ని అధికారికంగా నమోదు చేయడం చాలా అవసరమని పేర్కొన్నారు. ప్రజల జీవనోపాధి, భూములు, వనరుల పరిరక్షణ కోసం గ్రామసభలు ఏకగ్రీవంగా తీర్మానాలు ఆమోదించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మోడీ సర్కార్ పూర్తిగా అణివేస్తోందని అన్నారు. ఈ చట్టాన్ని బలహీనపరచడం ద్వారా మోడీ ప్రభుత్వం కోట్లాదిమంది రైతులు కార్మికులు, భూమిలేని గ్రామీణ పేదల ప్రయోజనాలను దెబ్బతీస్తున్నదని ఆరోపించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం యధావిధిగా ఉండాలని కూలీల డిమాండ్లకు అనుగుణంగా 150 రోజులు పెంచాలని రోజువారీగా కూలీలకు వేతనం 350 ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి ఇంటి కళ నిర్వీర్యమేనా ?

## - బేస్మెంట్‌కు మొరం కొట్టడానికి కూడా రాజకీయమా!



**చిన్నంబావి/ సూర్య మేజర్ న్యూస్:** చిన్నంబావి మండల పరిధిలోని లక్ష్మిపల్లి గ్రామానికి చెందిన ఇటుకల మహేష్ తన కొత్త ఇంటి బేస్మెంట్ భర్తీ చేయడం కోసం మొరం మట్టి నీ కొట్టుకుంటుంటే రాజకీయ రంగు పులిమి అధికార కాంగ్రెస్ నాయకులు మా పర్మిషన్ తోనే మొరం కొట్టుకోవాలి మీరు గ్రామంలో ఏదైనా సరే మా కనుసన్న లోనే జరగాలని వారిని బెదిరించడం జరిగింది. అయిన తన ట్రాక్టర్ సహాయం తో మొరం మట్టి కొట్టుకుంటున్న సందర్భంలో జెసిబి ని బంద్ చేయించి అదేవిధంగా ట్రాక్టర్లను కూడా బంద్ చేయించడం జరిగింది. కానీ మండల తాసిల్దార్ ని కలిసి ఇటిక్యాల మహేష్ మా ఇంటి నిర్మాణం కోసం మొరం మట్టి కొట్టుకోవడానికి పరిమిషన్ ఇవ్వమని అడగగా ఊర్లో ఎవరన్నా మొరం మట్టి కట్టుకుంటే మీరు కూడా కొట్టుకోండి అని చెప్పడం జరిగింది కానీ గ్రామంలో ఉండే రాజకీయ నాయకులు మాత్రం మా పర్మిషన్ లేకుండా ఎలా కొడతారో చూస్తామని బెదిరిస్తూ జెసిబిలను డ్రైవర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు స్థానిక ఎస్ఐ మాత్రం చోద్యం చూస్తూ అధికార నాయకులకు వత్తసు పలుకుతున్నారు ఇదెక్కడి న్యాయం సామాన్య జనాలు ఇల్లు నిర్మించుకోవడం ఎలా ఈ ప్రజాస్వామ్యంలో ఎవరికి నచ్చిన వ్యక్తికి వారు ఓటు వేసుకుని హక్కు రాజ్యాంగమే కల్పించినప్పటికీ కూడా ఇంకా మాకు ఓటు వేయలేదని కక్షపూరితంగా వ్యవహరిస్తూ మొరాన్ని అడ్డుకుంటే ఇదెక్కడి న్యాయం అని అడిగితే చిన్న చిన్న విషయాలను కూడా రాజకీయం చేస్తూ కేసులపేరుతో వేధించాలని చూస్తుంది ఈ ప్రభుత్వం. చిన్నంబావి మండలం లో వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు మొరం మట్టిని కొట్టుకుంటున్న చోద్యం చూస్తున్నారు కానీ ఇక్కడికి వచ్చేవరకు రాజకీయ కక్షాలు పులుముతున్నారు. కాలం ఎప్పుడూ కూడా ఒకే విధంగా ఉండదు ఇది ఎందుకు అర్థం చేసుకోలేకపోతున్నారు ఈ నాయకులకు తెలవడం లేదు

# పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

విభజన సమయంలో ఆత్మకూరును ప్రత్యేక స్థానానికి గుర్తించేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. “నేను దప్పిక కొన్న గుర్రాన్ని నాది దగ్గరకు తీసుకు వెళ్తాను కానీ తాగేది గుర్రంకి ఇష్టంకే వదిలేస్తున్నాను” అదేవిధంగా అభివృద్ధి కోసం నిధులుతెస్తున్నాను, దానిని వాడుకోవడం మీపైనే ఆధారపడి ఉందని కార్యకర్తలును ఉద్దేశించి అన్నారు. చిన్నచిన్న పొరపాట్లు విడనాడాలని, ఐక్యమత్యంతో ఆత్మకూరులో మున్సిపాలిటీ నందు కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని సూచించారు. మునిసిపాలిలో గెలుపే ముఖ్యం ఆత్మ కూర అభివృద్ధి చేయాలనేది నా తాపత్రయం అని అన్నారు.నేను టికెట్లు అమ్ముకునే వాడిని కాదు ,నేను అమ్ముకునే దయనీయ స్థితిస్థితినాకు లేదు అమ్ముకోవడం కంటే పక్కన ఉన్న కృష్ణా నదిలో పడి చావడం మంచిది అని అన్నారు. తప్పుడు ప్రచారాలు చేయవద్దు, నమ్మవద్దని ఆత్మకురూ అభివృద్ధిని నాశనం చేయవద్దని చేతులు జోడించి ప్రార్థించారు. నేను ఇదివరకు ఎవరికీ హాని చేయలేదని అన్నారు. నాకోసం కాదని ఆత్మకూరు అభివృద్ధి కోసం ఆలోచించాలని సూచించారు .మునిసిపల్ నూతన భవన కోసం ఐదున్నర కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రస్తుతం సీటు వచ్చిన వారు కాకుండా సీటు రానివారు ఏదో ఒక పోస్ట్ లో తప్పకుండా కూర్చోబెడతానని హామీ ఇచ్చారు. త్వరలోనే నామినేటెడ్ పోస్టులు మంజూరు అవుతాయని, వాటిలో సీట్లు రాని వారికి అవకాశం కల్పిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రహమతుల్లా, పరమేష్ ,నల్లగొండ శ్రీనివాసులు, తులసిరాజు, మొగిలి గంగాధర్ గౌడ్ ,వివిధ వార్డులకు పోటీ నామినేషన్ వేసిన వారు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు రాజీ మార్గం

(మొదటి పేజీ తరువాయి)

మంత్రాలను ప్రయోగిస్తున్నారు. భవిష్యత్ రాజకీయ పదువులపై హామీలు టిక్కెట్ దక్కని నాయకులకు భవిష్యత్తులో మంచి అవకాశాలు కల్పిస్తామని కాంగ్రెస్ అగ్ర నాయకులు హామీ ఇస్తున్నారు. అధికార పార్టీ నేతలు వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్ పదవులు, కో ఆప్షన్ సభ్యులుగా అవకాశం ఇస్తామని నచ్చజెబుతున్నారు. సీనియర్ నాయకుల రంగప్రవేశం అసమ్మతి నేతలను నేరుగా పిలిపించుకుని మాట్లాడటం, వారి కష్టాన్ని పార్టీ గుర్తిస్తుందని భరోసా ఇవ్వడం చేస్తున్నారు. పార్టీ క్రమశిక్షణ తప్పితే భవిష్యత్తు ఉండదని సూచిస్తున్నారు. సమీకరణలు, సర్వే రిపోర్టులే ఆధారంగా టిక్కెట్ ఎందుకు ఇవ్వలేదో వివరించడానికి పార్టీ గద్వాలలో ఇప్పుడు సర్వే రిపోర్టులను ఆయుధంగా వాడుకుంటున్నాయి. సర్వేలో వేరే అభ్యర్థికి సానుకూలత ఎక్కువగా ఉందని, అందుకే ఇవ్వాల్సి వచ్చిందనే గణాంకాలతో సహా వివరిస్తున్నారు. కులం, లోకల్ సమీకరణాల వల్ల టిక్కెట్ కేటాయింపు మార్చాల్సి వచ్చిందని నచ్చజెబుతున్నారు. కొంతమంది అభ్యర్థులు ఇప్పటికే ప్రచారం కోసం, నామినేషన్ కోసం కొంత ఖర్చు చేస్తే, వారిని శాంతింపజేయడానికి, వారు చేసిన ఖర్చును పార్టీ భరిస్తుందని, అధికారిక అభ్యర్థి నుంచి సహకారం అందేలా చూస్తామని హామీలు ఇస్తున్నారు. కొన్ని సర్వేలు పార్టీ అధిష్టానానికి కూడా అందడం లేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రజాక్షేత్రంలో ఒక రకమైన చర్చ జరుగుతుంటే సర్వేల రిపోర్టులు మాత్రం మరో రకంగా ఉంటున్నాయని కొందరికి అనుకూలంగా రిపోర్టులు తయారయ్యాయని విమర్శలు కూడా ఉన్నాయి. ప్రజాక్షేత్రంలో జరుగుతున్న చర్చలు రకరకాలుగా ఉండడంతో సర్వే రిపోర్టలపై కూడా కొన్ని అనుమానాలు ఉన్నాయనీ అంటున్నారు. ఈ వార్డుల్లో టికెట్టు కోసం సమరమేనా గద్వాల అధికార కాంగ్రెస్ పార్టీలో 37 వార్డుల్లో కొన్ని వార్డులో సమరమే కనిపిస్తుంది. 37వ వార్డులో కాంగ్రెస్ పార్టీ మైనార్టీలకు ప్రాధాన్యత ఇచ్చేవిధంగా సీటును వారికి కేటాయించింది.



ఇకపోతే 14వ వార్డులో కాంగ్రెస్ పార్టీ టికెట్ రామేశ్వరి కుర్మన్నకు కేటాయించగా అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంజిపేట శంకర్ తనదైన శైలిలో అధిష్టానం నుండి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో చర్చలు జరిపి టికెట్ కేటాయింపుకు కసరత్తు చేస్తున్నారని జోరుగ చర్చలు నడుస్తున్నాయి.కగా గంజిపేట శంకర్ , కుర్మన్న మధ్య పోటీ నెలకొంది. ఇద్దరిలో బీఫామ్ గురించి గొడవ జరుగుతుంది. బిఫాం ఎవరికి దక్కకపోయినా అక్కడ ఇద్దరి మధ్య సమరం తప్పదు. అదేవిధంగా 11వ వార్డులో మోషిన్,ఇసాక్ మధ్య టికెట్ పోటీ ఉంది. 29వ వార్డులో నునే శ్రీధర్,కరాటే సత్యం,కలీమ్ మధ్య విపరీతమైన పోటీ ఉంది. సర్వే రిపోర్టులో ప్రకారం శ్రీధర్ కు కొంత అనుకూలంగా ఉండటం ఎమ్మెల్యే ఆశీర్వాదం ఉండటంతో నూనే శ్రీధర్ కు టికెట్ కేటాయించినట్లు తెలుస్తుంది.దాదాపుగా కాంగ్రెస్ టికెట్ల కేటాయింపులో ఎమ్మెల్యే బండ్ల మార్క్ స్పష్టంగా కనపడుతుంది.

**ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి నివాసానికి చేరుకున్న అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ :** గద్వాల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బి ఫార్మ్ లకు సంభందించి చర్చలు కొనసాగుతున్నాయి. మరో వర్గానికి సంభందించి సీట్ల పంపిణి పై జోరుగా సాగుతున్న చర్చలు.నడిగడ్డ కాంగ్రెస్ లో బి ఫామ్ లొల్లి హుటాహుటిన సరితా తిరుపతయ్య ఇంటికి ఏఐసీసీ సెక్రెటరీ సంపత్ కుమార్ మున్సిపల్ ఎలక్షన్స్ నేపథ్యంలో నడిగడ్డ లో బి ఫామ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య గారికి మరియు ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి కి సగం సగం అంటూ మీనాక్షి నటరాజ్ ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ కు ఆదేశాలు ఇవ్వడం జరిగినందున హుటా హుటా గా ఏఐసీసీ సంపత్ కుమార్ సరితా తిరుపతయ్య తో చర్చిస్తున్నట్లు సమాచారం కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడినా వారికి బి ఫామ్ ఇవ్వవలెను అని కోరుతున్న సరితా తిరుపతయ్య14 వ వార్డు కుర్మన్న కు బుజ్జగింపుల పర్వం కొనసాగుతుంది. తన వార్డు ను కాంగ్రెస్ పార్టీ నుండి శంకర్ కు కేటాయిస్తున్నట్టు ప్రచారం నడుస్తుండడం తో కుర్మన్న పోటీ నుండి తప్పుకోవాల్సిందిగా నాయకులు బుజ్జగిస్తున్నట్టు సమాచారం.

## విబిజిరామ్‌జి బిల్లు రద్దు చేయాలి



**కోడేరు, సూర్యన్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగిస్తూ విబి జిరామ్‌జి బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కోడేరు ఎంపీడీవో కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి పి నరసింహ మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా వామపక్షాలు పార్లమెంటులో 64 మంది డిమాండ్తో అప్పటి యూపీఏ ప్రభుత్వం మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో 2005లో గ్రామీణ కూలీలకు ఉపయోగపడే ఉపాధిహామీ పథకాన్ని తీసుకొచ్చిందని అన్నారు. ఎంతోమందికి ఉపయోగపడే ఈ పథకాన్ని బిజెపి కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం డిసెంబర్ 18న రద్దుచేసి దాని స్థానంలో విబిజి రాంజీ బిల్లును పార్లమెంటులో ఆమోదింప చేసుకొని గ్రామీణ కూలీలకు తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. వి బి జి రామ్ జి బిల్లులో గత చట్టానికి పూర్తి భిన్నంగా కూలీల హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర చేసిందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కూలీల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని విబీ జి రాంజీ బిల్లును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి 200 రోజులు పనులు కనిపిస్తూ రోజుకు 800 రూపాయలు కూలీ డబ్బులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు డేగ శివుడు, సంగం మండల నాయకులు సి.పర్వతాలు, పి వల్లి, మరాటి వెంకటయ్య, శివ శంకర్, బండారు పర్వతాలు, తీగలపల్లి భూనిర్వాసితుల పోరాట కమిటీ కార్యదర్శి శేఖర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శివశంకర వరప్రసాద్, ఉపాధిహామీ పథకం కోడేరు మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎంపీ ఓ బలరాంకు మెమోరండం అందజేశారు.

## సంతూ సేవాలాల్ మహారాజ్ మందిర నిర్మాణానికి స్థలం కేటాయించాలి



**వెల్దండ సూర్యన్యూస్:** మండల కేంద్రంలో గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీసంతు సేవాలాల్ మహారాజ్ మందిర నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ సోమవారం తహసిల్దార్ కార్తీక్ కుమార్‌కు గిరిజన సంఘం నాయకులు ప్రజాప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. గిరజన సంఘం మండల అధ్యక్షుడు అజిత్ నాయక్ ఆధ్వర్యంలో తహసిల్దార్ మర్యాదపూర్వకంగా కలిసి మండలంలో 56 గిరిజన తండాలో 11,000 పైగా జనాభా ఉన్నారని వారికి ఆరాధ్య దైవమైన సంతూ సేవాలాల్ మహారాజ్ మందిర నిర్మాణానికి స్థలం కేటాయించాలని విన్నవించారు. ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్రకార్యవర్గ అధ్యక్షుడు శంకర్ నాయక్. సర్పంచ్‌లు రమేష్ నాయక్. రవీందర్ నాయక్. నాగులు నాయక్. నారాయణ నాయక్ గోపాల్ నాయక్. అంజి నాయక్ రాహుల్ నాయక్ పాల్గొన్నారు.

## 12న సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలి

### - కెవిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కురుమయ్య



**పాలమూరు సూర్య న్యూస్:** సామాజిక న్యాయాన్ని సమాధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెలో దళితులు పాల్గొని విజయవంతం చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం కురుమయ్య విజ్ఞప్తి చేశారు. సోమవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన ఆ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తూ, అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తొలగించే కుట్ర పన్నుతుందని ఆరోపించారు. కమ్యూనిస్టుల పోరాటంతో యూపీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చేలా కేంద్ర ప్రభుత్వం నిధులు తగ్గించిందని,పని దినాలు కుధిస్తూ పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు.గాంధీని హత్య చేసిన గాడ్సేవారసులే నేడు గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని హత్యచేశారని విమర్శించారు. కరువు, వలసలు, కరోనా నుండి దళితులు, గిరిజనులు, పేదలకు ఒక వరం లాంటిఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడం తగదన్నారు. గ్రామీణ, పట్టణ పేదలపై ముప్పేట దాడి చేసిన నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకునేందుకు సామాజిక శక్తులు సార్వత్రిక సమ్మెలో భాగస్వాములు కావాలని కోరారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మాణిక్యం రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజు, వెంకట్ రాములు, టంకర రాములు,మనోహర్,ప్రసాద్,రవి,కురుమూర్తి,మహేందర్ పాల్గొన్నారు.

# తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### - చెన్నంపల్లి సర్పంచ్ లలిత చిరంజీవి

### - పోస్టాఫీస్ స్కీమ్స్ ప్రభుత్వ హామీ పూర్తి భద్రత - బిపిమ్ బాలాజీ



**లింగాల, సూర్య న్యూస్:** ప్రజలకు పోస్టల్ శాఖ అందిస్తున్న విలువైన సేవలను సద్వినియోగం చేసుకోవాలని చెన్నంపల్లి సర్పంచ్ లలితచిరంజీవి అన్నారు. సోమవారం పోస్టల్ సేవలు- పోస్టల్ స్కిమ్స్ పై అవగాహన సదస్సు చెన్నంపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోస్టల్ శాఖలో ఉన్న పొదుపు ఖాతాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజలంతా నిత్యం అందుబాటులో ఉండే పోస్టాఫీసులను వినియోగించుకొని పోస్టల్ సేవలు పొందాలని సూచించారు. అనంతరం బిపిఎం బాలాజీ మాట్లాడుతూ పోస్టాఫీస్ ముఖ్యమైన స్కీమ్స్ ప్రయోజనాల గూర్చి వివరించారు. పోస్టాఫీస్ సేవింగ్స్ అకౌంట్ ఇది బ్యాంక్ సేవింగ్స్ అకౌంట్‌లానే ఉంటుందన్నారు. చిన్న మొత్తాలతో కూడా ఖాతా ఓపెన్ చేయవచ్చని ప్రభుత్వ గ్యారెంటీ ఉంటుందన్నారు. సురక్షితంగా డబ్బు నిల్వచేసుకుంటూ, రోజువారీ అవసరాలకు ఉపయోగించుకోవచ్చు అన్నారు.రికరింగ్ డిపాజిట్ (ఆర్డి) నెలకు కనీసం 100 నుంచే ప్రారంభం 5 సంవత్సరాల కాలపరిమితి క్రమంగా పొదుపు అలవాటు పెరుగుతుందని దీంతో మధ్యతరగతి, ఉద్యోగులు, చిన్న వ్యాపారులకు మంచిదన్నారు.టైమ్ డిపాజిట్ (టీడీ)1, 2, 3, 5 సంవత్సరాల ప్లాన్లు 5 సంవత్సరాల టీడీ కి ట్యాక్స్ మినహాయింపు (80సి)ఫిక్స్డ్ డిపాజిట్‌లా స్థిర ఆదాయంతో ప్రయోజనం పొందవచ్చు న్నారు. మంత్లీ ఇన్కమ్ స్కీమ్ (ఎంఐఎస్) ఒకసారి డిపాజిట్ చేస్తే ప్రతి నెల వడ్డీ వస్తుంది రిటైర్డ్ వ్యక్తులకు అనుకూలమని నెలనెలా స్థిరఆదాయం ఉంటుందన్నారు. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పిపిఎఫ్) 15 సంవత్సరాల కాలపరిమితి పన్ను మినహాయింపు (80సి తో పాటు వడ్డీ కూడా ట్యాక్స్ (ఫ్రీ) దీర్ఘకాల భద్రత, రిటైర్మెంట్ ప్లానింగ్ చేసుకోవచ్చన్నారు. సుకన్య సమృద్ధి యోజన ఆడపిల్లల కోసం ప్రత్యేకంగా అత్యధిక వడ్డీ రేట్లలో ఒకటి పన్ను మినహాయింపులు ఉన్నాయని ఆడపిల్లల చదువుకు వివాహ ఖర్చులకు ఇది ఉత్తమం అన్నారు. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ (ఎన్ఎస్సి)5 సంవత్సరాల కాలపరిమితి భద్రమైన పెట్టుబడి ట్యాక్స్ సేవింగ్ ఉంటుందని రిస్క్ లేకుండా పెట్టుబడి పెట్టొచ్చన్నారు.కిసాన్ వికాస్ పత్ర (కేవీపీ) పెట్టిన డబ్బు నిర్ణీత కాలంలో రెట్టింపు రైతులు,సాధారణ ప్రజలకు అనుకూల మన్నారు. గ్యారెంటీ రిటర్న్ ప్రయోజనం పొందవచ్చన్నారు. పోస్టాఫీస్ స్కీమ్స్ ప్రభుత్వ హామీ పూర్తి భద్రత ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో కూడా సులభంగా అందుబాటులో ఉంటుంది. చిన్న మొత్తాలతో పెట్టుబడి అవకాశం, ట్యాక్స్ సేవింగ్ స్కీమ్స్ ఉంటాయని పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మనిషా, బిఆర్ఎస్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామం నుండి జాతీయ స్థాయికి

### - చిన్నతాండ్రపాడు గ్రామ విద్యార్థిని షూటింగ్ బాల్‌లో సువర్ణ ప్రభంజనం




**ఐజ సూర్య న్యూస్ :** పేదరికం ఆమె ప్రతిభకు అడ్డుకాలేదు కూలి పనే ఆ కుటుంబానికి జీవనాధారమైనా, పట్టుదలతో ఆ విద్యార్థిని జాతీయ స్థాయి క్రీడల్లో మెరిసి తన గ్రామానికి, జిల్లాకు పేరు తెచ్చింది. జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ మండలం తాండ్రపాడు గ్రామానికి చెందిన సుధాకర్, ఎలిజిబెత్ దంపతుల మూడవ కుమార్తె సువర్ణ, షూటింగ్ బాల్ క్రీడలో అద్భుత ప్రదర్శన చేస్తూ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. గత జనవరి 17, 18 తేదీలలో వికారాబాద్ జిల్లా తాండూరులో జరిగిన రాష్ట్ర స్థాయి సౌత్ జోన్ సీనియర్ మహిళల షూటింగ్ బాల్ పోటీలలో ఉమ్మడి మహబూబ్ నగర్ జట్టు తరపున సువర్ణ ప్రాతినిధ్యం వహించి వెండి పతకం సాధించింది. ఈ ప్రతిభ ఆధారంగా ఫిబ్రవరి 6 నుండి 9 వరకు ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో జరగనున్న జాతీయ స్థాయి సీనియర్ మహిళల షూటింగ్ బాల్ పోటీలకు ఆమె ఎంపికైనట్లు రాష్ట్ర షూటింగ్ బాల్ ఉపాధ్యక్షుడు, కోచ్ బి. గోపాలం తెలిపారు. సువర్ణ గత ఏడాది కాలంగా వరుస విజయాలతో దూసుకుపోతోంది. సెప్టెంబర్ 2025లో మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురులో జరిగిన జూనియర్ షూటింగ్ బాల్ పోటీలలో కాంస్య పతకం, డిసెంబర్ 14న తాండూరులో జరిగిన 'అస్మిత ఖేలో ఇండియా' పోటీలలో రాణించి వచ్చే ఏప్రిల్‌లో ఉత్తరప్రదేశ్ (ఘజియాబాద్)లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. అలాగే డిసెంబర్ 29 నుండి 31 వరకు వరంగల్ జిల్లా అన్నారంలో జరిగిన పోటీలలో పాల్గొని మహబూబ్ నగర్ జట్టు విజయానికి కృషి చేసి వెండి పతకం అందుకుంది. ప్రస్తుతం మహబూబ్ నగర్ సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాలలో బి.ఏ. ద్వితీయ సంవత్సరం చదువుతున్న సువర్ణ, తన తల్లిదండ్రుల కష్టాన్ని స్మరించుకుంటూ, స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సాధించడమే తన లక్ష్యమని వెల్లడించింది. కోచ్ బి. గోపాలం ప్రోత్సాహంతో జాతీయ స్థాయిలో రాణిస్తున్న సువర్ణను కళాశాల ప్రిన్సిపాల్ జయప్రద, పి.డి. రజిని, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు ఘనంగా అభినందించారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలి





**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని యన్మనగం డ్లలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మిం చిన, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని సర్పంచ్ రంజిత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రంజిత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను కొన్ని అనివార్య కారణాలవల్ల పంపిణీ చేసే సమయానికి ఎన్నికల కోడ్ రావడంతో లబ్ధిదారులకు పంపిణీ చేయడం ఆగిపోయిందని, అప్పటినుండి ఇప్పటివరకు లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించలేదని. దీంతో గత రెండేళ్లుగా ఖాళీగా ఉండటంతో కిటికీలు, తలుపులు పాడైపోయి, ఈ ఇల్లు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారాయని. ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఈ ఇళ్లకు రిపేర్లు చేయించి, లబ్ధిదారులకు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్‌కు, జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ హన్మంతు నాయక్, మాజీ సర్పంచ్ హన్మంతు,మాజీ ఉపసర్పంచ్ రఘువీర్, తాహెర్, గోవింద్ నాయక్, మక్సుద్, నాగేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఉచిత నేత్ర రెటీనాపతి వైద్య పరీక్షలు



**గోపాల్పేట సూర్య :** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి జిల్లా మెడికల్ ఆఫీసర్ సాయినాథ్‌రెడ్డి ఆదేశానుసారం మధుమేహగ్రస్తులకు ఉచితంగా షుగర్‌పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణకుమారి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ డయాబెటిక్ రెటినోపతి స్క్రీనింగ్ చేయడం వల్ల షుగర్ పేషెంట్లకు కంటి చూపు పైన అవగాహన కల్పించి వారికి మధుమేహం వల్ల చూపు కోల్పోయే అవకాశం ఉందని డాక్టర్ సూచించారు కావున గ్రామ ప్రజలు ఈ అవకాశా న్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ క్యాంపు మంగళవారం ఉంటుందని వివరించారు. డాక్టర్ తారా శశాంక్ ఆప్తామెట్రిస్ట్ పార్వతి సూపర్వైజర్ నాగమణి హెల్త్ అసిస్టెంట్ వెంకటమ్మ నాగమణి జ్ఞానేశ్వర్ మధుబాబు గ్రామ కార్యదర్శి బాలరాజు ఆశా కార్యకర్తలు తదితరులున్నారు.

## రైతులకు బోనస్ అమౌంట్ ఇవ్వాలని అడిషనల్ కలెక్టర్ లక్ష్మి నారాయణ వినతి పత్రం

### - బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఎస్.రాజు
### - సల్కపురం మాజీ సర్పంచ్ ఆంజినేయులు



**దరూర్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని దోర్నాల గ్రామనికి చెందిన రైతులు దాదాపు 179 మంది నవంబర్ పదిహేను వ తారీఖున ఐకేపీ సెంటర్ ద్వారా అమ్మడం జరిగింది, వీరిలో దాదాపుగా 156 మంది రైతులకు బోనస్ అమౌంట్ వచ్చినవి మిగితా 23 మంది రైతులకు బోనస్ అమౌంట్ రాకపోవడం వలన అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఎంతో కష్టపడి వడ్లు పండించి ఐకేపీ ద్వారా ప్రభుత్వనికి అమ్మితే ఇంతవరకు రైతులకు బోనస్ అమౌంట్ పడకపోవడం చాలా దారుణం అని బండారి ఎస్ రాజు, సల్కపురం ఆంజినేయులు కలెక్టర్ వివరించారు, తక్షణమే రైతులకు బోనస్ అమౌంట్ పడేలా చూడాలని అడిషనల్ కలెక్టర్ డీసీఎస్ఓ సూచించడం జరిగింది, కాంగ్రెస్ ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేసిన 48 గంటలలో బోనస్ అమౌంట్ ఇస్తామని చెప్పి రైతులుని ఈ విదంగా మోసం చెయ్యడం కరెక్ట్ అని ప్రభుత్వన్ని ప్రశ్నించారు బండారి ఎస్ రాజ్. ఈ కార్యక్రమంలో రైతులు రమేష్, నరసిములు, నారాయణ, మునిస్వామి, గోపన్న తదితరులు పాల్గొన్నారు.

## పొట్ట కూటి కోసం ప్రాణాలతో పోరాటం



**రాజోలి సూర్య న్యూస్:** రెక్కడితేగాని డొక్కాదని జీవితాలు కూలీ పనులకు దూరప్రాంతాలకి వెళ్లి పని వెళ్లే మహిళా కూలీలు రాజోలి మండల కేంద్రము నుండి మనవపాడు మరియు ఇటిక్యాల వంటి మండలాలకు ప్రతి రోజూ వెళ్లివస్తు ఉంటారు వీరి అసహయతను ఆసరాగా తీసుకుని ఆటో బోలేరో వాహనాల యజమానులు డ్రైవర్లు అపరిమితంగా మనుషులను ఎక్కించి కూలీల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు అసలే రోడ్లు సరిగా లేని ఈ రహదారుల్లో ఇలా పరిమితికి మించి ఎక్కడం వలన ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు ప్రభుత్వ అధికారులు స్పందించి ఇలాంటి ప్రమాదాలు జరగకముందే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కేంద్ర బడ్జెట్‌ను సవరించాలి

### - పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు మారుతి

**పాలమూరు సూర్యన్యూస్:** విద్యారంగ అభివృద్ధిని నిరాశపరచిన కేంద్ర బడ్జెట్ ను వెంటనే సవరించాలని పిడిఎస్ జిల్లా అధ్యక్షులు మారుతి డిమాండ్ చేశారు. పాలమూరు యూనివర్సిటీలో సోమవారం ఏర్పాటుచేసిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీప్రభుత్వం మరోసారి నిర్లక్ష్యం చేసిందని, విద్యారంగానికి కేవలం రూ.1.39 లక్షల కోట్లు మాత్రమేనని, అత్యధిక యువత, విద్యార్థులు గల దేశానికి కేంద్ర నిధులు సరిపోవు అన్నారు. కేంద్ర బడ్జెట్లో కనీసం 10శాతం, జిడిపిలో 6శాతం నిధులు కేటాయించాలని, విద్యావేత్తలు, మేధావుల సూచనలు పరిఘనలోకి తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలు, గ్రామీణ విద్య, ఉపాధ్యాయ నియామకాలు, స్కాలర్షిప్ల వంటి మౌలిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా సాగిన మండల స్థాయి 'సీఎం కప్' క్రీడలు

### - క్రీడా స్ఫూర్తిని చాటాలన్న తహసీల్దార్ జ్యోతి

**ఐజ సూర్య న్యూస్ :** మండల/యుఎల్బి స్థాయి సీఎం కప్ 2025-2026 క్రీడా పోటీలు సోమవారం ఉత్తనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో నిర్వహించబడ్డా యి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల మెజిస్ట్రేట్ మరియు తహసీల్దార్ జ్యోతి హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జ్యోతి మాట్లాడుతూ విద్యార్థినీవిద్యార్థులు శారీరకంగా మరియు మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ఏ ఆటల పోటీలలోనైనా రాణించగలరని తెలిపారు. గెలుపు ఓటములను సమానంగా తీసుకొని, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిస్తూ ఉన్నతస్థా నాలను అందుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్తనూరు సర్పంచ్ రాణేమ్మ, మండల మెజిస్ట్రేట్ తహసీల్దార్ జ్యోతి, సీఎం కప్ మండల కన్వీనర్ భాస్కర్ (ఎంపీడీవో), మండల విద్యాధికారి రాములు దయాల్, డివైస్ ఓ కృష్ణ, పిడి నాగేష్, జిల్లా స్టేడియం ఇన్చార్జ్ బషీర్ అహ్మద్, సీఎం కప్ మండల కన్వీనర్ సతీష్ కుమార్ (పిడి ఉత్తనూర్) పాల్గొన్నారు. వివిధ పాఠశాలల పీడీలు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగింది.






# పిఎంశ్రీ జిల్లా పరిషత్ హైస్కూల్‌ను సందర్శించిన పిఎంశ్రీ రాష్ట్ర పరిశీలన అసిస్టెంట్ డైరెక్టర్ ఇందిరా






**ధరూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ హైస్కూల్ ను పీఎం శ్రీ రాష్ట్ర పరిశీలన అసిస్టెంట్ డైరెక్టర్ ఇందిరా ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 10వ తరగతి విద్యార్థులకు సాయంత్రం వేళలో అల్పాహారం అందజేస్తున్నారా లేదా పరిశీలించారు విద్యార్థులకు ప్రతిరోజు చిరుధాన్యాలు అమలు అయ్యేటట్లు సూచించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి విద్యార్థులు రాసిన పరీక్ష పేపర్లను ఆన్లైన్లో ఎంట్రీ చేశారా లేదా విద్యార్థులందరూ పాఠశాలకు హాజరయ్యేటట్లు చూడాలన్నారు మధ్యాహ్న భోజన పథకానికి మెనూ ప్రకారం రుచికరంగా శుభ్రంగా నాణ్యత తో వడ్డించాలని వంటవారికి తెలియజేశారు. పాఠశాల పరిశీలాలను పరిశీలించి గ్రంథాలయము, ల్యాబ్ ను పరిశీలించి పలు రికార్డులను పరిశీలించారు పాఠశాల గదులను పరిశీలించారు పీఎం శ్రీ పాఠశాల రికార్డులను మరియు ఖర్చులను గమనించారు. అన్ని రకమైన స్నాక్స్‌ను వడ్డించాలని ఎండిఎం ఏజెన్సీ వాళ్ళకి తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ మూత ఇబ్బందుల్లో ప్రయాణికులు, రైతులు

**మాగనూర్ సూర్య న్యూస్ :** గత మూడు రోజులుగా మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ పెట్రోల్ బంక్ యజమాన్యం సిబ్బంది కొరత నేపంతో మూడు రోజులుగా డీజిల్ పెట్రోల్ పోయకుండా కస్టమర్లను ఇబ్బందులు గురి చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. బంకులో స్టాక్ ఉన్న కూడా ఇలా నిర్లక్ష్యంగా బంకును ఇష్టానుసారంగా మూత పెట్టడంతో హైవేకి దగ్గరగా ఉండడంతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు. మరిముఖ్యంగా ఇటు పది కిలోమీటర్లు అటు పది కిలోమీటర్ల పైగా ఎక్కడ కూడా దగ్గర్లో పెట్రోల్ బంక్ లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వెళుతున్న వారు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇదే విషయంపై సదరు బంకు యజమాన్యాన్ని గతరెండు రోజుల క్రితం స్థానిక తహసిల్దార్‌ను సంప్రదించగా అలాంటిదేమీ లేదు వెంటనే సమస్యలు లేకుండా చూసుకుంటామని తెలిపారు. అయినా కూడా రెండు రోజులు గడిచిపోయిన అదే నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. అటు రైతులు ఇటు వాహనదారులు ఉద్యోగస్తులకు ఇబ్బందులకు గురి చేస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బంకు యాజమాన్య లైసెన్స్ రద్దు చేయాలని వాహనదారుల డిమాండ్ చేశారు.



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**చిన్నంబావి / సూర్య మేజర్‌న్యూస్:** ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని గ్రామ సర్పంచ్ కేతపగ జయమ్మ అన్నారు. సోమవారం నాడు చిన్నంబావి మండలంలోని పెద్దమారూర్ గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుంచి సీసీరోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా చేపట్టనున్న రోడ్డు నిర్మాణంతో గ్రామంలో మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్ వార్డు సభ్యులు పురేందర్ నాయుడు, కే.విష్ణు, మాజీ చైర్మన్ బి. నరసింహారెడ్డి, హనుమంతరావు, మాజీ సర్పంచ్ కల్వకోల్ హుస్సేనయ్య, ఎస్. బీముడు, పి. రాజ్ కుమార్, మోహన్ యాదవ్, కే. గోపాల్, కే. శివ, బాలస్వామి, రాముడు, కే. కురుమయ్య తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



**కోడేరు, సూర్యన్యూస్ :** మండల కేంద్రంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు కోడేరు మండల మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు ప్రత్యేక చొరవతో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా అండర్ డ్రైనేజీ మరియు సిసి రోడ్డు కు సోమవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు అండర్ డ్రైనేజీ మరియు సిసి రోడ్డు నిర్మాణానికి 16 లక్షలు మంజూరు చేయడంతో కాలనీ వాసులు మంత్రి జూపల్లి కృష్ణారావు కి, కోడేరు మండల మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి, ఉపసర్పంచ్ మాసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగినేని జగదీశ్వరరావు, ఆదిరాజు, ఆది కొమ్ము చిన్న రాములు, ఆది చంద్రమ్మ, ఆది చంద్రయ్య, సొప్పరి పెద్ద బాల పీరు, దళిత నాయకులు ఆది సోమనాథ్, ఆది కొమ్ము దానయ్య, బీఎస్పీ నాయకులు ఆది దానయ్య, మధు, కాంట్రాక్టర్ పల్లె కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ 13వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కొత్త శ్రీనివాసులు ప్రచారం



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** నాగర్‌కర్నూల్‌లో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. నాగర్ కర్నూల్ పట్టణంలోని 13వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న కొత్త శ్రీనివాసులు సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు విస్తృతంగా పర్యటించారు. గడపగడపకు తిరిగి గతంలో తాను చేసిన అభివృద్ధి చేయబోయే పనులను వివరిస్తూ తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు .వార్డులోని ప్రజలు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కొత్త శ్రీనివాసులును ఆదరిస్తూ ,ఆశీర్వదిస్తూ ,హామీ ఇస్తున్నారు. గతంలో కూడా ఇదే వార్డులో కౌన్సిలర్ గా కొత్త శ్రీనివాసులు గెలుపొంది ఎన్నో అభివృద్ధి పనులు చేయడం తో ప్రజల నుండి భారీ ఆదరణ లభిస్తుంది.

## ఆరో వాడలో జోరుగా బీజేపీ ప్రచారం



**దేవరకద్ర సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆరో వార్డులో బిజెపి అభ్యర్థి. గోపి జ్యోతి రాజు గెలుపు కొరకై. బిజెపి నియోజకవర్గ. నాయకులు కొండ ప్రశాంత్ రెడ్డి ప్రచారంలో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ. బిజెపి అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని అంటూ వారు ప్రచారం ముమ్మురంగా కొనసాగించారు.

## వైభవంగా రథోత్సవం



**మాగనూర్ సూర్య న్యూస్:** మండలంలోని మందిపల్లిలో శ్రీ ఆంజనేయ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రథోత్సవం వైభవంగా నిర్వహించారు. పుష్పాలు తోరణాలతో అలంకరించి రథోత్సవంపై ఉత్సవ విగ్రహం ఉంచి రథోత్సవాని లాగారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొన్ని స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. ఆనంతరం మాజీ ఎమ్మెల్యే ను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజుల ఆశిరెడ్డి , గ్రామ సర్పంచ్, పెద్ద, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# పాలిటిక్స్‌కు బ్రాండ్ నేమ్..

- గత 50 ఏళ్లుగా రాజకీయంతో ముడిపడిన నాగులపల్లి కుటుంబం
- 3 పర్యాయాలు కోస్గి సర్పంచుగా సేవలు అందించిన నాగులపల్లి వెంకటయ్య.
- వెంకటయ్య కోడలు శ్రీలత ఒక్కసారి సర్పంచ్, మరోకోడలు పద్మావతి తొలి మున్సిపల్ కౌన్సిలర్
- మరోసారి అదృష్టం పరీక్షించుకునేందుకు కొడుకు సిద్ధం



మాజీ సర్పంచ్ నాగులపల్లి వెంకటయ్య



మొదటి మహిళ సర్పంచుగా పని చేసిన నాగులపల్లి శ్రీలత.



కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి నాగులపల్లి నరేందర్

**కోస్గి సూర్య న్యూస్:** రాజకీయాలలో ఒక తరం గెలవాలంటేనే ఎంతో కష్టపడాలి అలాంటిది 50ఏళ్లుగా రాజకీయాలలో కొనసాగుతున్న నాగులపల్లి వెంకటయ్య కుటుంబం సభ్యులు కూడా ఆయన అడుగుజాడల్లో కోస్గి రాజకీయాలలో తమదైన ముద్ర వేస్తున్నారు.ఇంటి కోడళ్ల ఒకరు మేజర్ గ్రామపంచయతి సర్పంచుగా సేవలు అందిస్తే మరొకరు మొదటి మున్సిపల్ కౌన్సిలర్‌గా 8వవార్డు నుండి గెలిచి ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం కొనసాగిస్తున్న వెంకటయ్య రాజకీయ వారసుడు నాగులపల్లి నరేందర్ ఇప్పుడు చైర్మన్ పదవిని పొందడానికి సిద్ధమవుతున్నారు.నాగులపల్లి వెంకటయ్య రాజకీయాలలో కొనసాగినత కాలం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవే పరమావధిగా పని చేసి కోస్గి ప్రజల మన్ననలు పొందారు.అదే నమ్మకంతో ఆయన కుమారుడు నరేందర్ కూడా కోస్గి రాజకీయాలలో తనదైన ముద్ర వేసేందుకు అడుగులు వేస్తున్నారు.

**మూడు సార్లు సర్పంచుగా వెంకటయ్య :** నాగులపల్లి వెంకటయ్య రాజకీయ జీవితంలో మూడుసార్లు సర్పంచుగా కొనసాగారు.నాడు అభివృద్ధి లక్ష్యంగా పనిచేసి వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విదంగా కృషి చేసారు. పదవీకాలం పూర్తయిన తర్వాత పూర్తి స్థాయి రాజకీయాలకు దూరమైన ఆయన తరువాత కాలంలో కోస్గి సర్పంచ్ స్థానం మహిళలకు రిజర్వు కావడంతో ఆయన రెండవ కుమారుడు నరేందర్ సతీమణి శ్రీలత గ్రామ మొదటి మహిళ సర్పంచుగా 2013లో జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 3600 పైచిలుకు రికార్డ్ మెజారిటీతో గెలిచి సర్పంచుగా ఎన్నికయ్యారు. ఆతరువాత జరిగిన పరిణామాలలో కోస్గి మేజర్ గ్రామ పంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారడంతో వెంకటయ్య మొదటి కుమారుడు శ్రీనివాస్ సతీమణి పద్మావతి 8వ వార్డు నుండి. కౌన్సిలరుగా సేవలు అందించారు.

**ఈసారి ఎన్నికల బరిలో నరేందర్ :** 2026 మున్సిపల్ ఎన్నికలలో కోస్గి మున్సిపల్ చైర్మన్ స్థానం బీసీ జనరల్ కావడంతో అధికార కాంగ్రెస్ పార్టీ నాగులపల్లి నరేందర్ ను చైర్మన్ అభ్యర్థిగా బరిలోకి దింపింది.ఉన్నత విద్యావంతుడైన నరేందర్ చైర్మన్ పీఠాన్ని అధిరోహించడాని మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాడు. ఇలాంటి రాజకీయ వారసత్వం కలిగిన కుటుంబం కోస్గి చరిత్రలో ప్రత్యేక అధ్యాయంగా నిలిచింది.

# మున్సిపల్ ఎన్నికల వేళ బీఫారాలు అందజేసిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

**కొల్లాపూర్, సూర్యన్యూస్:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కొల్లాపూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ అభ్యర్థులకు బీఆర్ఎస్ పార్టీ బీఫారాలు అందజేసిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కొల్లాపూర్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాం. మనం చేసిన అభివృద్ధి పనులే నేడు ప్రజల కళ్లముందు సాక్ష్యంగా ఉన్నాయి. రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, మౌలిక సదుపాయాల అభివృద్ధి గురించి ప్రజలకు ధైర్యంగా వివరించండి అని అన్నారు. ప్రతి కౌన్సిలర్ అభ్యర్థి, నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో పని చేయాలి. ఎలాంటి అడ్డంకులు ఎదురైనా వెనకడుగు వేయకుండా గుండె ధైర్యంతో ముందుకు సాగాలి. ప్రజలు మన పనిని గుర్తించి గులాబీ జెండాకు మద్దతు ఇస్తారు” అని పేర్కొన్నారు.ఈ ఎన్నికల్లో 19 వార్డుల్లో గెలుపే లక్ష్యంగా కష్టపడి పని చేయండి. ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీతో పోరాడితే విజయం మనదే. కొల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్ ఖాతాలో వేసి, గులాబీ జెండాను మున్సిపాలిటీలో ఎగరవేయాలి అని పిలుపునిచ్చారు. బీఫారం పొందిన ప్రతిఅభ్యర్థికి నాహృదయపూర్వక శుభాకాంక్షలు. విజయం





తో తిరిగి వచ్చి, కొల్లాపూర్ మున్సిపల్ కోటాలో గులాబీ జెండాను గర్వంగా ఎగరవేయండి అని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు.

# ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలను మోసం చేసే కుట్ర చేస్తున్నారు

**అచ్చంపేట సూర్యన్యూస్:** దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలను మోసం చేసే కుట్ర చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఏఐసీసీ జనరల్ సెక్రటరీ మీనాక్షి నటరాజన్ అన్నారు. సోమవారం అచ్చంపేట మండలంలోని బుడ్డ తాండ గ్రామంలో టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో మరియు ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌లతో కలిసి ఉపాధి హామీ కూలీలు పనిచేసే ప్రదేశానికి వెల్లి కూలీలను వివరాలు అడిగి తెలుసుకున్నారు ఎన్ని గంటలు పని చేస్తున్నారు. మీకు ఎంత కూలి ఇస్తున్నారు అన్న వివరాలు ఉపాధి కూలీలను అడిగి తెలుసుకున్నారు. 2006 సంవత్సరంలో దేశ ప్రజలకు మేలు చేసే ఉద్దేశంతో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం ప్రవేశపెట్టడం జరిగిందని కూలీలకు గుర్తు చేశారు. అయితే నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆ పథకం పేరును మార్చి పని గంటలు తగ్గించి రాష్ట్రాలపై భారంపడే విధంగా నిర్ణయాలు తీసుకుని మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పథకంను నిర్వీర్యం చేస్తున్నారని, ఉపాధి కూలీలకు వివరించారు. నాడు త్రేతా యుగంలో శ్రీరాముడు ప్రజలందరికీ మేలు చేస్తే ఈనాడు దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఉపాధి హామీ పథకాన్ని మార్చి కూలీలకు అన్యాయం చేసే విధంగా విబి జీ రాంజీ పేరుతో దేశ ప్రజలను మోసగిస్తున్నారని అన్నారు. ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న సమయంలో మీనాక్షి నటరాజన్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియోకాల్‌లో సంభాషించారు. అచ్చంపేట ప్రాంతాల్లోని ఉపాధి కూలీలతో ముచ్చటిస్తున్నట్లు సీఎంకు మీనాక్షి నటరాజన్ వివరించారు. ఇక్కడి ప్రజలు పేరు మార్చే పథకాలపై పోరాటకంకి సిద్ధంగా సీఎంకు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో పాటు ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, పాల్గొన్నారు.









సూర్య
www.suryaa.com
మంగళవారం
3 ఫిబ్రవరి 2026

## గ్రామీణ ఉపాధి హామీ పథకం మార్పును వ్యతిరేకిస్తూ బుడ్డ తాండ గ్రామపంచాయతీ తీర్మానం



**అచ్చంపేట సూర్య న్యూస్:** అచ్చంపేట మండలంలోని బుడ్డతాండ గ్రామపంచాయతీ నుండి సోమవారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం పేరు మార్పును వ్యతిరేకిస్తూ గ్రామసభ తీర్మానం చేసింది. ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరును తొలగిస్తే కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గాంధీ పేరు తొలగిస్తే అభ్యంతరం లేదు కానీ మార్పులు చేస్తే ఊరుకోమని, అందుకు అచ్చంపేట ఉపాధి హామీ హక్కుల కోసం పోరాటం చేస్తామని, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ మరియు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, ఎమ్మెల్సీ శంకర్ నాయకులు, బుడ్డ తండా గ్రామపంచాయతీ చేసిన తీర్మానంపై సర్పంచ్‌తో పాటు కార్యదర్శి ఉపాధి కూలీలు సంతకాలు చేశారు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం పేరుమార్పుపై త్వరలో అచ్చంపేట నుండిఉపాధి హామీకూలీలతో కలసి ఆందోళన కార్యక్రమం కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని వారు తెలిపారు.

## ఈనెల 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి
## సిఐటియు జిల్లా అధ్యక్షులు గోవింద్ రాజ్



**మక్తల్ సూర్యన్యూస్:** ఈనెల 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు గోవింద్ రాజు అన్నారు. పట్టణ కేంద్రంలో సోమవారం మండల విద్యాధికారి కి మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు గోవింద్ రాజ్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక, పారిశ్రామిక, విధానాల వల్ల ప్రజలు కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి జాతీయ కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు 2026 ఈ నెల 12 న జరిగే దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు అమల్లోకి తెస్తూ 2025 నవంబర్ 21 న ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలన్నారు. విద్యుత్ సవరణ చట్టం 2025 ను ఉపసరించుకోవాలని, పేదలకు పని గ్యారంటీ కల్పిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కొనసాగించాలని, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు 26వేల రూపాయలు పెంచాలని సూచించారు. ఈ సమ్మె కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కవిత, రాజమ్మ, అమీనా, అభిబి, ఆ మీద బేగం, లక్ష్మి, అలివేలు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 12 ఫిబ్రవరిన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి
## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బండపల్లి శివరాములు



**వంగూరు సూర్య న్యూస్ :** కేంద్ర ప్రభుత్వంఅనుసరిస్తున్న కార్మిక రైతు ఉద్యోగ వ్యతిరేక విధానాలకు దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శివరాములు కోరారు. సోమవారం ఆయన గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి ఈనెల 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసును మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీఈవో నరసింహులుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. నూతనంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని 2025 విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని రైతులకు మద్దతు ధర ప్రకటించాలని వ్యవసాయ కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన బి వి జి రామ్ జి పథకాన్ని రద్దుచేసి మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని అదేవిధంగా స్కీం వర్కర్లకు సమస్యలను పరిష్కరించాలని ప్రతినెల 1వ తేదీన గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు అందజేయాలని జీవో నెంబర్ 51ను రద్దు చేయాలి ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు రాఘవేందర్ ఉపాధ్యక్షులు లింగమయ్య మండల నాయకులు వెంకటయ్య బాలనారాయణ లింగం పర్వతాలు లక్ష్మయ్య పాల్గొన్నారు.

## సమతా మూర్తి కేంద్రంలో చిన జీయర్ స్వామిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

### - ఆలయాల నిర్మాణానికి సంపూర్ణ సహకారంచిన జీయర్ స్వామి హామీ







**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పురావస్తు, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు పెద్దకొత్తపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో నూతన దేవాలయాల నిర్మాణానికి సహకారం కోరుతూ కాంగ్రెస్ నాయకులు సమతా మూర్తి కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పెద్దకొత్తపల్లి గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం, బాచారం, తీర్థంపల్లి గ్రామాల్లో ప్రతిపాదిత నూతన దేవాలయాల నిర్మాణానికి సంబంధించి చిన జీయర్ స్వామి ని,కుడికిళ్ళ మైహోం రామేశ్వర్ రావును పెద్దకొత్తపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ, మాజీ సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్యలు కలిశారు. ఆలయాల నిర్మాణానికి అవసరమైన సహాయం, సహకారం అందిస్తామని, చిన జీయర్ స్వామి వెంటనే స్పందించి హామీ ఇవ్వడం విశేషం. చిన జీయర్ స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలోని పురాతన దేవాలయాలతో పాటు మన గొప్ప వారసత్వం, సంస్కృతిని కాపాడటం ప్రతి హిందువు బాధ్యత. గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల అభివృద్ధి భక్తి, సంస్కృతి పరిరక్షణకు దోహదపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ, మాజీ జెడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య, పెద్దకొత్తపల్లి మాజీ సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర రెడ్డి, బాచారం గ్రామ సర్పంచ్ నిమ్మల వెంకటమ్మ,శ్రీను, ఉపసర్పంచ్ తాళ్ల వెంకటస్వామి, తీర్థంపల్లి గ్రామ సర్పంచ్ బయ్యన్న, ఉపసర్పంచ్ దశరథ్, మాజీ సర్పంచ్ సాలయ్య, మండల మత్స్యకార సంఘం అధ్యక్షుడు గడ్డిగోపుల ఎల్లయ్యతో పాటు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీజ్ చేసిన ఇసుకను తరలించిన వారిపై చర్యలు తీసుకోవాలి

### - బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు



**ఉప్పునుంతల సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండలం పెద్దాపూర్ గ్రామ పరిధిలోని దుందుబీ వాగు నుంచి అక్రమంగా రవాణా చేసి డంపు చేసిన ఇసుకను డిసెంబర్ 31, 2025న తహసిల్దార్ అద్దంకి సునీత మరియు వారి సిబ్బంది సమక్షంలో సుమారు 350 ట్రిప్పుల ఇసుకను సీజ్ చేసినట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు తెలిపారు. అయితే సీజ్ చేసిన ఇసుక రాత్రికి రాత్రే మాయమవుతోందని పేర్కొంటూ తహసిల్దార్ సునీతకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు ఆయన వెల్లడించారు. పెద్దాపూర్ గ్రామంలోని చెన్నకేశవ స్వామి ఆలయ సమీపంలో సీజ్ చేసిన ఇసుకను జనవరి 31, 2026 శనివారం రాత్రి సమయంలో గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు రెండు ట్రాక్టర్ల ద్వారా లోడ్ చేసుకొని లక్ష్మాపూర్ గ్రామంలో డంపు చేసినట్లు ఆరోపించారు. ఈ ఘటనపై తహసిల్దార్ స్వయంగా గ్రామానికి వచ్చి సీజ్ చేసిన ఇసుకను తనిఖీ చేసి అక్రమంగా తరలించిన వారిపై, సంబంధిత ట్రాక్టర్లపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా సీజ్ చేసిన ఇసుకను ప్రభుత్వ అవసరాలకు లేదా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచితంగా సరఫరా చేయాలని, అది కూడా తహసిల్దార్ సమక్షంలోనే జరగాలని సూచించారు. అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకోని పక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తహసిల్దార్ సునీతకు అందజేసిన లేఖలో స్పష్టం చేసినట్లు కొత్త రవీందర్ రావు తెలిపారు.

## శాలివాహన నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

### - శాలివాహన సంఘం అధ్యక్షుడు. సూర్యవంశం శివ
### - యూత్ అధ్యక్షుడు సూర్యవంశం కర్ణ





**పెబ్బేరు సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర శాలివాహన కుమ్మర సంఘం అధ్యక్షులు నడి కుడి జయంతి రావు పిలుపుమేరకు. వనపర్తి జిల్లా .పెబ్బేరు మండలం సూగురు గ్రామంలో శాలివాహన కుమ్మర సంఘం పెబ్బేరు గౌరవ సలహాదారుడు సూర్యవంశం పరుశరాముడు. సూర్యవంశం నాగన్న. మండల అధ్యక్షుడు హర్షవర్ధన్. ఆధ్వర్యంలో సోమవారం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు. సూర్యవంశం శేఖర్. ఆంజనేయులు. అధ్యక్షులు. సూర్యవంశం శివ. ఉపాధ్యక్షులు. సూర్యవంశం. వెంకటస్వామి. రఘు వర్ధన్. ప్రధాన కార్యదర్శి. సూర్యవంశం. ఎల్ల స్వామి. కోశాధికారి. సూర్యవంశం చంద్రమోహన్. యూత్ అధ్యక్షులు సూర్యవంశం కర్ణ. ఉపాధ్యక్షులు సూర్యవంశం దశరథ. ప్రధాన కార్యదర్శి. సూర్యవంశం. పరంధాములు. కోశాధికారి. సూర్యవంశం ఉదయ్. లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు శివ మాట్లాడుతూ. శాలివాహన కుమ్మర వృత్తులను. ప్రభుత్వం గుర్తిస్తలేదు. కాబట్టి మన కుల బంధువులందరూ ఐక్యతగా ఉండి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మన వృత్తికి సంబంధించిన సామాగ్రి. బీసీ కార్పొరేషన్ లోన్లు. ప్రతి ఒక్కరికి అందేలా పోరాడుతామని. అన్నారు. ఈ కార్యక్రమంలో రాముడు. వెంకటేశ్వర్లు. జనార్ధన్. తిక్కన్న. భరతుడు. వెంకటయ్య. శేఖర్ ఆంజనేయులు. భాస్కర్. వెంకటేష్. మహేష్.. రమేష్. రాజు. రాముడు. తదితర కుల బంధువులు పాల్గొన్నారు.

## విజయవంతమైన సోషల్ టాలెంట్ టెస్ట్



**మహబూబ్‌నగర్ సూర్య న్యూస్:** జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం మహబూబ్నగర్ వారి ఆధ్వర్యంలో జిల్లాలో ప్రభుత్వ, జిల్లాపరిషత్ కేజీబీవీలలో పదవ తరగతి చదివే విద్యార్థులకు జిల్లా కేంద్రంలోని గాయత్రీ ఫంక్షన్ హాల్లో సోమవారం టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో అన్నిపాఠశాలల నుంచి తెలుగు, ఇంగ్లీష్‌మీడియం విద్యార్థులు 200 మంది పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి టాలెంట్ టెస్టులు నిర్వహించడం వలన విద్యార్థులలో పోటీ తత్వం, పిల్లలలో పెంపొందుతాయని రాబోయే పోటీ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించడానికి ఉపయోగపడుతుందని అదేవిధంగా రానున్న రోజుల్లో వివిధ ఉద్యోగాలలో పోటీ పడడానికి సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్టులు ఎంతగానో దోహదపడతాయని తెలియజేశారు. విజేతలకు బహుమతులు అందజేశారు. తెలుగు మీడియం లో మొదటి బహుమతి పి.శ్రీకాంత్ జెడ్పిహెచ్ఎస్ తాటికొండ 82 మార్కులు,రెండవ బహుమతి ఎస్.లక్ష్మణ్ జెడ్పిహెచ్ఎస్ వేపూరు 80 మార్కులు, మూడవ బహుమతి పి రాజు జెడ్పిహెచ్ఎస్ వేపూరు 77 మార్కులు సాధించారు. ఇంగ్లీష్ మీడియం లో మొదటి బహుమతి జి.అరవింద్ జడ్పిహెచ్ఎస్ (బాలురు) గండీడ్ 77 మార్కులు,పిజి సాయికృష్ణ మోడల్ బేసిక్ హై స్కూల్ 77 మార్కులు రెండవ బహుమతి,ఏ.ప్రవీణ్ గౌడ్ జడ్పిహెచ్ఎస్ కందూర్ 74 మార్కులు, మూడవ బహుమతి యు.సంజీవిని జడ్పీహెచ్ఎస్ (బాలికలు)బాలానగర్ 70 మార్కులు సాధించారు. ఈ కార్యక్రమంలో ఎ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్, సి ఎం ఓ సుధాకర్ రెడ్డి ,సోషల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రతంగా పాణి రెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్, విష్ణువర్ధన్ గౌడ్, బాలవర్ధన్ రెడ్డి పాండురంగ, వెంకటయ్య బురాన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



**ఊర్కొండ: సూర్య న్యూస్ :** మండలంలోని ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన నీరటి సంజయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ.5000 అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముచ్చర్ల వీనిత ధర్మేందర్ రెడ్డి, వార్డు సభ్యులు శివ, నాగార్జున, యూత్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ కుమార్, ప్రభాకర్, లవ, హరీష్, ఆంజనేయులు, మహేష్, రాజు తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**వెల్దండ సూర్యన్యూస్:** మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన రాములమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ కొండల్ యాదవ్. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఆయన వెంట. అశోక్ కుమార్. వావిళ్ళ కొండలు. మార్కండేయుడు. డీలర్ వెంకటయ్య. వావిళ్ల యాదగిరి. ఉడుత శివ. బాలు. చంద్రమౌళి ఉన్నారు.

## పురాతన కాలం నాటి బావి శుభ్రత కొరకు సహకరించండి

**రాజోలి సూర్య న్యూస్:** రాజోలి మండలం (జోగులాంబ గద్వాల జిల్లా) లోని ఈ మెట్ల బావి గద్వాల సంస్థానాధీశుడు రాజా నల్ల సోమనాద్రి (పెద్ద సోమభూపాలుడు) నిర్మించినట్లు స్థానిక చరిత్ర మరియు ఆధారాలు తెలుపుతున్నాయి. రాజా సోమనాద్రి పాలన కాలం సుమారుగా 17వ శతాబ్దం (సా.శ. 1662 ప్రాంతం) లో ఉండేది. ఈ సమయంలోనే ఆయన గద్వాల కోటతో పాటు రాజోలి ప్రాంతంలో కోట గోడలు, బురుజులు మరియు ఈ మెట్ల బావిని నిర్మించారు. రాజోలిలోని శ్రీ లక్ష్మీ వైకుంఠ నారాయణ స్వామి ఆలయానికి సమీపంలో ఈ చారిత్రక కట్టడాలు ఉన్నాయి. ఆ కాలంలో తాగునీటి అవసరాల కోసం మరియు వ్యవసాయం కోసం ఇటువంటి మెట్ల బావులను శిల్పకళా నైపుణ్యంతో నిర్మించారు. అయితే ఈ బావి 2009నాటి వరదల కారణంగా ఈ బావి నీరు కలుషితమవడంతో నీటిని ఎవరూ కూడా వాడలేదు ఈ కారణంగా ఈ బావిలో చెత్త వేయడం మొదలుపెట్టారు అప్పటినుండి ఈ బావి చెత్త కుప్పలా మారింది. ఇప్పుడు ఈ బావిని నెలరోజులనుండి శుభ్రం చేస్తున్నారు ఇంకా పూడిక తీసే పని ఉంది ఈ బావి చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని ప్రయత్నం చేస్తున్నారు దీంతోపాటు ఒక మోటారు బావి లోపలికి ఎవరు వెళ్లకుండా మోటార్ సహకారంతో నీరు తీసుకుపోయే విధంగా ఏర్పాటు చేయాలని ప్రయత్నం ఈ బావిని ఒకప్పుడు శుభకార్యాలకు అన్ని విధాలా వాడేవారు మళ్లీ పూర్వ వైభవం తేవాలని ప్రయత్నం దాతలు ఎవరైనా ముందుకొచ్చి ఈ బావి అభివృద్ధి తోడ్పాటు కోసం స్వచ్ఛందంగా దాతలు ముందుకు రావాలని బావిని శుభ్రం చేస్తున్న యువకులు కోరుకుంటున్నారు దాతలు సంప్రదించవలసిన నంబర్స్ 7981586309, 7675970375

## కాంగ్రెస్ పార్టీ దరూర్ మండల అధ్యక్షులు పటేల్ శ్రీనివాసులుని పరామర్శించిన జెడ్పీ మాజీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య



దరూర్ సూర్య న్యూస్: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పటేల్ శ్రీనివాసులు ప్రమాదం శాతు కింద పడి చేయి విరగడం జరిగింది విషయం తెలుసుకున్న సరితమ్మ వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. వీరి వెంబడి మధుసూదన్ బాబు, శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి సర్పంచ్ శిరీష రాజశేఖర్ రెడ్డి, ఎల్లప్ప,రామకృష్ణ పెదొడ్డి సర్పంచ్, సీసాల వెంకట్ రెడ్డి, ఆనంద్ గౌడ్, తిమోజీ, బోరుబండి వీరన్న, జాంపల్లి వెంకట్ రెడ్డి, పర్శ, అలంపూర్ శ్రీనివాస్, ఈశ్వర్, పరుశురాం, అయ్యప్ప, గ్రామ నాయకులు ఉన్నారు.

## పేదలకు వ్యతిరేకమైన బడ్జెట్ - సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.రాములు



**పాలమూరు సూర్య న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలంగా, పేదలకు వ్యతిరేకంగా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు ఆరోపించారు.బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ సిపిఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన ధర్నాలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కేటాయింపులు పెంచడంతప్ప ఖర్చు చేయడంలో పట్టణ, గ్రామీణ ప్రజలను విస్మరిస్తుందన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించి, నిధుల కేటాయించి ప్రాజెక్టు పూర్తి కావడానికి సహకరించాలని,పేద ప్రజల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఉంటే ప్రతి మూడు నెలలకోసారి ఈ బడ్జెట్ పై సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి చంద్రకాంత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాజకుమార్, మాణిక్యం రాజు, మనోహర్, వెంకట్రాములు పాల్గొన్నారు.

## ఎన్నికల భద్రతా చర్యలపై ఎస్పీడీ జానకి సమీక్షా సమావేశం



**పాలమూరు సూర్య న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లాలో జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్, మునిసిపాలిటీల ఎన్నికల నేపథ్యంలో పోలీస్ శాఖ ముందస్తు చర్యలపై ఎస్పీడీ జానకి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. సాధారణ,క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవలసిన బందోబస్తు ఏర్పాట్లపై ప్రత్యేక సూచనలు ఇచ్చారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి అనుగుణంగా భద్రతా చర్యలు చేపట్టాలని, పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బంది కేటాయింపు, గస్తీ, చెక్‌పోస్టులు, సీసీటీవీ పర్యవేక్షణ అంశాలపై దృష్టి సారించాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో అదనపు బలగాలు, క్విక్ రెస్పాన్స్ టీములు సిద్ధంగా ఉంచాలని, అసాంఘిక శక్తులపై నిఘా పెంచాలని సూచించారు. మద్యం, నగదు, ప్రలోభాల పంపిణీపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఎవరైనా ఎన్నికల నియమాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో అదనపు ఎస్పీ ఎన్ బీ.రత్నం, డి.ఎస్.పిలు వెంకటేశ్వర్లు, గిరి బాబు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్ ద్దీన్, రూరల్ సీఐ గాంధీ నాయక్, భూత్పూర్ సీఐ రామకృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ బాలరాజ, ఎస్ ఐ లు పాల్గొన్నారు.

## పదరలో ఘనంగా సీఎం కప్ మండల స్థాయి టోర్నమెంట్



**పదర. సూర్యన్యూస్:** పదర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నాడు సీఎం కప్ మండల స్థాయి టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా వాలీబాల్. కబ్బడి. కోకో. అథ్లెటిక్స్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పదర ఎంపీఈఓ హనుమంత్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్నక్రీడా నైపుణ్యాన్ని తెలుసుకోవడం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు పదర మండలంలో నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. పి ఈ టి ఆంజనేయులు మాట్లాడుతూ సీఎం కప్ మండల స్థాయి టోర్నమెంట్లో ప్రతిభ కనబరిచిన వారిని డివిజన్ స్థాయికి ఎంపిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు పుల్యా నాయక్. ఉపాధ్యాయులు. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శంకర్ జి నాలుగో వర్ధంతి.





**పదర. సూర్యన్యూస్:** మండలపరిధిలోని మన్ననూర్ గ్రామంలో బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నాడు కీర్తిశేషులు మంగళ శంకర్ జి నాలుగో వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ జి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆర్డిటి రూరల్ డెవలప్మెంట్ ట్రస్టు స్వచ్ఛంద సంస్థ ఆస్పత్రి లో రోగులకు పండ్లు. బ్రెడ్. బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశార. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గంగిశెట్టి నాగరాజు మాట్లాడుతూ శంకర్ జి బిజెపి పార్టీ జెండాను భుజాన వేసుకొని గ్రామాలలో మండలాలలో జిల్లాస్థాయిలో తిరిగి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించాడని ముఖ్యంగా బస్టాండ్. సిసి రోడ్లు. తాగునీరు. సాగునీరు. హిందీ స్మశాన వాటిక. ఆయన చేసిన సేవలను కొని ఆడారు. ఈ కార్యక్రమంలో బిజెపి అమ్రాబాద్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్. సీనియర్ నాయకులు శేఖర్. ప్రసాద్. బాలకృష్ణ. శంకర్ గౌడ్. తదితరబిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పునుంతల జిల్లా పరిషత్ పాఠశాలలో సిఎం కప్-2025 ఎంపికలు - ఎంఈఓ చంద్రశేఖర్



**ఉప్పునుంతల సూర్యన్యూస్:** ఉప్పునుంతల మండల స్థాయి సిఎం కప్-2025 ఎంపికలను ఫిబ్రవరి 4, 2026 బుధవారం ఉదయం 9.00 గంటల నుంచి జిల్లా పరిషత్ ఉప్పునుంతల పాఠశాలలో నిర్వహించనున్నట్లు ఎంఈఓ చంద్రశేఖర్ తెలిపారు. ఈ మేరకు ఉప్పునుంతల ఎంపీడీఓ వరుణ్ తేజ్ అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి సిఎం కప్--2025 కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. క్లస్టర్ స్థాయిలో ఇప్పటికే ఎంపికైన అభ్యర్థులందరూ నిర్ణీత సమయానికి తప్పనిసరిగా హాజరై ఎంపికలలో పాల్గొనాలని ఆయన సూచించారు.సిఎం కప్ పోటీల ద్వారా గ్రామీణ క్రీడాకారులకు మంచి అవకాశాలు లభిస్తాయని, అందరూ సమయపాలన పాటించి ఎంపికలకు హాజరవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వరుణ్ తేజ్, ఎంఆర్ఓ సునీత, పీఈటీ లక్ష్మణ్‌తో పాటు ఇతర పీఈటీలు పాల్గొన్నారు.

## 34వ జాతీయ నాస్తిక మేళా కరపత్ర ఆవిష్కరణ



**పాలమూరు సూర్య న్యూస్:** 34వ జాతీయ నాస్తిక మేళా కరపత్రాలను సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోనిమైత్రి ప్రింటర్స్ దగ్గర ఆ సంస్థ నాయకులు ఆవిష్కరించారు. నాస్తిక మేళా గుంటూరు జిల్లా మంగళగిరి, నిడమర్రు గ్రామంలో చార్వాకా ఆశ్రమం లో ఫిబ్రవరి 14, 15 తేదీల్లో జరుగుతుందని వివిధ రంగాలకు చెందిన విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు, భౌతిక వాదులు, శాస్త్రీయ దృక్పథం పై, మూఢనమ్మకాలను వ్యతిరేకిస్తూ ప్రసంగిస్తారని వారు తెలిపారు. మొదటి రోజు నిప్పుల పై నడక, టెలిస్కోప్ ద్వారా అంతరిక్ష దృశ్య ప్రదర్శన, రెండో రోజు శాస్త్రవేత్తల చేత మూఢనమ్మకాలు, దేవుడు దయ్యం, మంత్ర తంత్రాలు, మ్యాజిక్కులు చేతబడి, మూఢవిశ్వాసాలపై చైతన్యపూరమైన ప్రసంగాలు ఉంటాయని తెలిపారు. నాస్తిక కళామండలి, ప్రజానాట్యమండలి, అరుణోదయ కళామండలి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. మేధావులు, హేతువాదులు, భౌతికవాదులు, కమ్యూనిస్టులు, అంబేద్కర్ రీస్టులు, నాస్తికులు, ప్రత్యామ్నాయ సంస్కృతిని కోరే వారు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాస్తిక సమాజం గౌరవ అధ్యక్షులు మైత్రి యాదయ్య, మహబూబ్నగర్ నాస్తిక సమాజం అధ్యక్షులు చింతకింది జనార్ధన్, కార్యదర్శి ఆడిటర్ చెన్నయ్య, బహుజన టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పట్నం చెన్నయ్య, ప్రజానాట్యమండలి కళాకారుడు జక్క గోపాల్,సభ్యులు నరసింహ పాల్గొన్నారు.

# టీజీఎస్సీ స్టడీ సర్కిల్ ఫౌండేషన్ కోర్సుల దరఖాస్తుకు ఈ నెల 22 వరకు అవకాశం

## - స్టడీ సర్కిల్ డైరెక్టర్ కాడం శ్రీనివాస్

**పాలమూరు సూర్య న్యూస్:** తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ మహబూబ్‌నగర్ జిల్లా బ్రాంచ్లో5 నెలల ఫౌండేషన్ కోర్సు (గ్రూప్-2,3 మరియు 4)తో పాటు బ్యాంకింగ్, ఆర్ఆర్‌బి మరియు యస్ యస్ సి పోటి పరీక్షల కోచింగ్‌కు గాను దరఖాస్తు గడువును ఈనెల 22వ తేదీ వరకు పొడిగించినట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ కాడం శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో గల గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అర్హత గల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అభ్యర్థులు దీనికి అర్హులుఅని పేర్కొన్నారు. అభ్యర్థులు www.tsstudycircle.co.in వెబ్సైటు నందు సంబంధిత డాక్యుమెంట్లతో వివరాలు ఎంట్రీ చేస్తూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మార్చి 1న, 55 మార్కులకు జిల్లాకేంద్రంలో ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. శిక్షణకు ఎంపికైన వారికి 5 నెలలు ఉచిత హాస్టల్ వసతి, భోజన వసతి, 150 రోజుల శిక్షణ,నాణ్యమైన తరగతులు,విలువైన స్టడీ మెటీరియల్, పర్సనల్ అలవెన్స్ పొందే అవకాశం ఉంటుందని ప్రకటనలో పేర్కొన్నారు. పూర్తి వివరాలకు వెబ్ సైట్ www.tsstudycircle.co.in నందు నోటిఫికేషన్ చూడాలని, 8977340006, నెంబర్ ను సంప్రదించాలని ప్రకటనలో కోరారు.

# మద్దిమడుగులో ప్రత్యేక పూజలు చేసిన నాగర్‌కర్నూల్ డిఇఓ రమేష్





**పదర. సూర్య న్యూస్ :** పదర మండల పరిధిలో మద్దిమడుగు శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం నాడు నాగర్ కర్నూల్ డిఇఓ రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకంటే ముందు అర్చకులు ఆలయ సిబ్బంది ఘనంగా స్వాగతంపలికి ఆలయ మర్యాదలకు ఘనంగా సన్మానించారు. అంతకంటే ముందు వంకేశ్వరం ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పదర ఎంఈఓ బుచ్చిబాబు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం ప్రధాన అర్చకులు వీరయ్య శాస్త్రి. తదితరులు ఉన్నారు.

# నేడు అంబటిపల్లిలో భూముల రీ సర్వే పై అవగాహన కార్యక్రమం



**లింగాల, సూర్యన్యూస్:** మండల పరిధిలోని అంబటిపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో నేడు భూముల రీ సర్వే అవగాహన సభ నిర్వహిస్తున్నట్లు అంబటిపల్లి సర్పంచ్ జంబుల శ్రీవాణి హనుమంత్ రెడ్డి సోమవారం తెలిపారు. రీ సర్వేతో రైతుల భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అందులో భాగంగా అంబటిపల్లిలో నేడు నిర్వహించబోయే రీ సర్వే అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు డాక్టర్ శ్రీ చిక్కుడు వంశీకృష్ణ,నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బడవత్ సంతోష్,జాయింట్ కలెక్టర్ అమరేందర్ ఆలాగే జిల్లా సర్వేయర్ తో పాటు లింగాల మండల తహసిల్దార్ వెంకటేష్, సర్వేయార్‌లు పాల్గొంటున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉదయం 10 గంటలకు జరిగే భూముల రీ సర్వే అవగాహన సభకు రైతులు, వివిధ పార్టీల నాయకులు,గ్రామస్తులు పాల్గొని తమ తమ సందేహాలను వివృతి చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరారు.

# సాఫ్ట్వేర్ ఇంజనీర్ మేధా దాతృత్వం

- సన్నిధి ఆశ్రమానికి వాటర్ గీజర్ బహుకరణ
- విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పండ్లు పంపిణీ
- అభినందించిన జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్




**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** మహబూబ్‌నగర్‌లోని భూ లక్ష్మీ కాలనీకి చెందిన ఉపాధ్యాయ దంపతులు కె.అనురాధ , జి. వెంకటేశ్వర్లు ల కుమార్తె సాఫ్ట్వేర్ ఇంజనీర్ జి.మేధా అనాథ విద్యార్థుల పట్లతన దాతృత్వాని చాటుకుంది. తల్లిదండ్రుల ఆశయాలకనుగుణంగా అనాథ విద్యార్థులకు అండగా నిలవాలనే సంకల్పంతో సాఫ్ట్వేర్ ఇంజనీర్ మేధా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తనసొంత ఖర్చుతో సోమవారం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏనుగొండ లో నిర్వహిస్తున్న సన్నిధి ఆశ్రమ విద్యార్థులకు వేడి నీళ్లతో స్నానం చేసేందుకు వీలుగా 25 లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ గీజర్‌ను బహుకరించారు. అంతే కాకుండా విద్యార్థులకు అవసరమైన రాత పుస్తకాలు, పెన్నులు, వివిధరకాల పండ్లు, బిస్కెట్లు ఉచితంగా పంపిణీ చేశారు. అనాథ శ్రమానికి భవిష్యత్తులో మరింతగా చేయూతనిస్తామని భరోసా ఇచ్చారు. ఉపాధ్యాయ దంపతులు అనురాధ, వెంకటేశ్వర్లులు మాట్లాడుతూ అనాథ విద్యార్థులు ఇష్ట పడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. రెడ్ క్రాస్ సన్నిధి ఆశ్రమానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. విద్యార్థులు వేడి నీళ్ల తో స్నానం చేసేందుకు వాటర్ గీజర్ అందజేసిన సాఫ్ట్వేర్ మేధా, ఉపాధ్యాయ దంపతులు అనురాధ, వెంకటేశ్వర్లు లను జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్ శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా లయన్ అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సన్నిధి విద్యార్థులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సన్నిధి ఆశ్రమం సూపరింటెండెంట్ వెంకటేశ్వరమ్మ, సిబ్బంది యాదమ్మ, అరుణ, శమంత, ప్రమీలమ్మ, లక్ష్మీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణను సద్వినియోగం చేసుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

## - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




**అచ్చంపేట సూర్యన్యూస్:** ప్రజలకు మెరుగైన పాలన అందించాలంటే ప్రభుత్వ అధికారులు తమ నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని, పాలనలో సామర్థ్యం పెంపొందించడంలో క్షేత్రస్థాయి పరిశీలన ఆధారిత శిక్షణతరగతులు కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ శిక్షణ కేంద్రంలో హైదరాబాద్ మానవ వనరుల అభివృద్ధి శిక్షణసంస్థ (ఎంహెచ్ఆర్డీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల క్షేత్రస్థాయి శిక్షణ కార్యక్రమాలను కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నల్లమల్ల టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ అటవీ ప్రాంతంలో ట్రెక్కింగ్, స్టడీ టూర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ఎంపికైన గ్రూప్-× అధికారుల కోసం ఈ శిక్షణ తరగతులను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజాపాలనలో అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు, ప్రభుత్వ విధానాల అమలుపై ప్రాయోగిక అవగాహన కల్పించడమే ఈ శిక్షణా కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. శిక్షణను అధికారులు సద్వినియోగం చేసుకొని, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు. నల్లమల్ల అటవీ ప్రాంతంలో ఉన్న ఆధ్యాత్మిక దేవాలయాలు, ప్రకృతి సౌందర్య ప్రదేశాలు, వన్యప్రాణులు, వివిధ రకాల పక్షులు, జంతువులతో పాటు అక్కడ నివసిస్తున్న చెంచు గిరిజనుల జీవన విధానం, నైపుణ్యాలు, సామాజిక-ఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేయాలని శిక్షణ పొందుతున్న అధికారులకు కలెక్టర్ సూచించారు.స్టడీ టూర్‌లో భాగంగా తొలి రోజు నల్లమల్ల అటవీ ప్రాంతంలోని సలేశ్వరం, అక్కమహాదేవి ఆలయాలను సందర్శించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సందర్శన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అందుబాటులో ఉంటారని, సమస్యలు ఎదురైతే వెంటనే తమదృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సూచించారు.నల్లమల అందాలను ప్రత్యక్షంగా వీక్షిస్తూ ప్రకృతి అనుభూతిని పొందాలని, దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిన అమ్రాబాద్ నల్లమల పెద్దపులుల అభయారణ్యంలోని దట్టమైన అడవులను సందర్శించి అధ్యయనం చేయాలని కలెక్టర్ కోరారు. నల్లమల అటవీ ప్రాంతం జలపాతాలు, గుహలు, దట్టమైన వృక్షజాలం, సమృద్ధమైన జంతుజాలంతో ప్రకృతి అందాలకు నిలయంగా ఉందని తెలిపారు. చరిత్రను ప్రతిబింబించే శాసనాలు, ప్రకృతి సౌందర్యాన్ని పరిచయం చేసే వాగులు--వంకలు, కృష్ణా తీరం వెంబడి ఉన్న ఆధ్యాత్మిక క్షేత్రాలు, దట్టమైన అడవుల్లో వన్యప్రాణుల సందళ్లు కలసి నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట అటవీ ప్రాంతాన్ని ప్రత్యేకంగాని లబెడుతున్నాయని, ఈ అధ్యయన పర్యటన ద్వారా అనేక అనుభూతులను అందిపుచ్చుకొని శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, అదనపు కలెక్టర్ అమరేందర్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, డా. డి. తిరువెంగళ చారి, కోర్స్ కోఆర్డినేటర్,కంబైన్డ్ ఫౌండేషన్ కోర్స్ , గ్రూప్ -× సర్వీస్ అధికారులు 2026 (బ్యాచ్--×) తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీ కులాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** త్వరలో జరగబోవు కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని బీసీ కులాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలనీ బీసీ సంఘాలు డిమాండ్ చేశాయి. రహదారులు మరియు భవనముల శాఖ ప్రాంగణంలో బీసీ జేఏసీ రైట్స్ స్టేట్ కన్వీనర్ సారంగి లక్ష్మీకాంత్ సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ,అన్ని బీసీ కుల సంఘాలు, సంఘాల పోరాటాల ఫలితంగానే మహబూబ్నగర్ మేయర్ గా బీసీలకు అవకాశం దక్కిందని అదే తరహాలో అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం కార్పొరేషన్ ఎన్నికల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించి అలాగే తొలి ఉప మేయర్ గా కూడా దళితులకు కేటాయించాలని అన్నారు.బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ ,సామాజిక న్యాయం పేరుతో దేశవ్యాప్త పర్యటన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ లోఎందుకు బీసీలకు కార్పొరేషన్ ఎన్నికల్లో తగిన ప్రాధాన్యత కల్పించలేదని అందుకు తగిన గుణపాఠం ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో చూపెడతామని అన్ని జనరల్ స్థానాలలో పార్టీలకతీతంగా బీసీ నాయకులను గెలిపించుకొని తీరుతామన్నారు. కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో కుమ్మరి కులానికి ఎలాంటి ప్రాతినిధ్యం దక్కలేదని కార్పొరేషన్ పదవుల్లో అయినా తమ కులానికి ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత డిఇఓ విజయ్ కుమార్, నాయి బ్రాహ్మణ సేవా సమితి పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, మేదరి సంఘం కార్యదర్శి ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ నాయకుడు సింగిరెడ్డి పరమేశ్వర్, నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటిపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి : మంత్రి



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** మున్సిపల్ ఎన్నికల్లో విజయమే పరమావధిగా కార్యకర్తలు పనిచేయాలన్నారు రాష్ట్రక్రీడా,పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖమంత్రి వాకిటిశ్రీహరి. మక్తల్ నియోజకవర్గం అమరచింత మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు మంత్రి బి.ఫామ్ లు అందజేశారు. గతంలో ఎన్నడూ లేనంతగా అమరచింత లో పలు అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. సీ.సీ రోడ్లు, డ్రైనేజీలు, మినీ ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఆక్వాకల్చర్‌లు అమరచింతకు వచ్చాయని వెల్లడించారు. మహిళలకు ఫ్రీ బస్సు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఆర్ టీ సీ అద్దె బస్సుల నిర్వహణ, పెట్రోల్ బంక్‌లు లాంటి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొంచిందన్నారు. ఇవే కాకుండా పార్టీలకతీతంగా అర్హులైన ప్రతీ పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం ఇస్తున్నామని గుర్తు చేశారు. గత పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన విధంగానే ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో కూడా కార్యకర్తలు సమష్టిగా పనిచేసి అమరచింత మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగురావేయాలన్నారు. ఈ ఎన్నికల్లో టికెట్ రాని వారు నిరాశ చెందవద్దని, కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారికి భవిష్యత్తులో పదవులు తప్పకుండా వస్తాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు వనపర్తి డీసీసీ అధ్యక్షుడు శివసేనా రెడ్డి, టీ.పీ.సీ.సీ కల్లు గీత సెల్ రాష్ట్ర చైర్మన్ నాగరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ అమరచింత మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, అరుణ్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### - ఎంఎల్ఏ జి.మధుసూదన్ రెడ్డి



**అడ్డాకుల, సూర్యన్యూస్:** ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలతో తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తున్నదని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం అడ్డాకుల మండల కేంద్రంలోని రైతు వేదిక దగ్గర కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీచేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అనంతరం ఇందిరా మహిళా సమైక్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశం

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల సూర్యన్యూస్:** సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్‌డీవో కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భూ భారతికి సంబంధించిన ఫైళ్ళు, రిజిస్టర్లు, ఇతర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని రికార్డులు సక్రమంగా ఉండాలని సూచించారు. కార్యాల యానికి వచ్చిన ప్రజల అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆ సమస్యలను నిబంధనల ప్రకారంనిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి సేవలు ప్రజలకు మరింత సులభంగా, ఉపయోగకరంగా ఉండేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అలివేలు, ఏవో వెంకట్ రావు, ఇతర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కష్టపడిన కార్యకర్తలకే తగిన ప్రాధాన్యత

### - తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్





**వెల్దండ. సూర్యన్యూస్:** కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో తీసుకురావడానికి సైనికుల పనిచేసిన నాయకులకు. కార్యకర్తలకే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో. పార్టీ, ప్రభుత్వ పదవుల్లో తగిన ప్రాధాన్యత కల్పించి గుర్తింపుని స్తామని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీనాక్షి నటరాజన్‌కు ఘనస్వాగతం పలికి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల. కార్యకర్తలతో సమావేశం అయ్యారుఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలను అభివృద్ధికి దూరంచేసే దిశగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా నరేంద్రమోడీ కుట్రలు చేస్తున్నారని ఆమె విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రజాపాలనలో జరుగుతున్న సంక్షేమ.అభివృద్ధి పథకాల అమలు తీరును ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళి జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త, నాయకుడు కష్టపడి పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు క్షేత్రస్థాయిలో కష్టపడిన కార్యకర్తలకు. నాయకులకు ప్రభుత్వ,పార్టీ పదవుల్లో, పథకాలలో సముచిత న్యాయం జరగడం లేదని మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకురావడంతో సానుకూలంగా స్పందించిన ఆమె రాబోయే అభ్యున్నతి అంశాలలో ప్రతి కార్యకర్తకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి సమన్వయ కర్త గంప వేణుగోపాల్. ఎన్ఎస్ యూఐ జాతీయ కార్యదర్శి అనులేఖ బోస. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతీలాల్ నాయక్. కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి. సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్. కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపతి రెడ్డి. తక్కళ్ళపల్లి శేఖర్,ఎర్ర శ్రీను. కృష్ణ ముదిరాజ్. ముదిగొండ రమేష్,పుల్లయ్య, పురుషోత్తమచారి. హమీద్. రషీద్. వెంకటరెడ్డి. భరత్ గౌడ్. శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులకు నిబంధనల ప్రకారం గుర్తులను కేటాయించాలి



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గుర్తులు కేటాయించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం జిల్లా నగరపాలక సంస్థ కార్యాలయం లోఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, నామినేషన్ ల ఉపసంహరణ పై రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. నామినేషన్ల విత్ డ్రా అనంతరం వివిధ రాజకీయ పార్టీల తరపున, స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచిన వారికి ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరించి ఆయా గుర్తులను కేటాయించాల్సి ఉంటుందన్నారు. వార్డుల వారీగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వివరాలతో కూడిన బ్యాలెట్ పేపర్ ల ముద్రణ విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఫైనల్ ప్రూఫ్ రీడింగ్ అనంతరం రిటర్నింగ్ అధికారులు బ్యాలెట్ పేపర్స్ ముద్రణ చేయించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే వారందరికీ పోస్టల్ బ్యాలెట్స్ అవకాశం కల్పించడం జరుగుతుందని, నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రిటర్నింగ్ అధికారులందరూ హ్యాండ్ బుక్కును క్షుణ్ణంగా అధ్యయనం చేసి అందులోని నిబంధనల ప్రకారం ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వర్తించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,ట్రైనీ నోడల్ అధికారి డి.ఈ.ఓ ప్రవీణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ రామానుజుల రెడ్డి,సి.ఎం.ఓ సుధాకర్ రెడ్డి శిక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆరో వార్డులో ముమ్మరంగా టిఆర్ఎస్ ప్రచారం



**దేవరకద్ర సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆరో వార్డులో ముమ్మరంగా టిఆర్ఎస్ మండల నాయకులతో కలిసి టిఆర్ఎస్ అభ్యర్థి కాటం అనిత.గెలుపు కొరకై. మండల టిఆర్ఎస్ నాయకులు ప్రచారంలో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ. టిఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని అంటూ వారు ప్రచారం ముమ్మరంగా కొనసాగించారు. వారి వెంట మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట టౌన్, అచ్చంపేట రూరల్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757